నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES


గోదావరిఖని: ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన ప్రజలు, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, నమస్కరిస్తున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



# సింగరేణి.. అన్నం పెట్టిన తల్లి

..వివరాలు 2లో

సింగరేణి అంటే తెలంగాణకు అన్నం పెట్టిన తల్లి అని, మన కొంగుబంగారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివర్ణించారు. సంస్థను కాపాడుకోవడంతోపాటు మరింత విస్తరించుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. కార్మికుల శ్రేయస్సు, సింగరేణి బతుకుదెరువును మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం, సింగరేణిని కాంగ్రెస్ ముంచిన తీరు.. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలు, సింగరేణి సంస్థను ఆదుకున్న తీరును వివరించారు. ఉద్యమ సమయంలోనే ఈ ప్రాంత సమస్యలన్నింటినీ గుర్తించామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని చెప్పారు. ₹600 కోట్ల మారటోరియంలో ఉండి మునగడానికి సిద్ధంగా ఉన్న సింగరేణిని కాపాడుకున్నామని, ₹2,200 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికి అప్పగిస్తామని, కార్మికులు ఇచ్చే పెర్క్స్ టాక్స్ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

- కరీంనగర్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- తెలంగాణ కొంగు బంగారం
- సింగరేణిని ముంచింది.. తెలంగాణను వంచించింది కాంగ్రెస్సే
- నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాట పట్టించినం
- డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకున్నం
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు 32 శాతం లాభాల వాటా ఇస్తున్నం
- రాష్ట్రంలోని ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికే అప్పగిస్తం
- కార్మికులకు పెర్క్స్ పన్ను మినహాయింపు చేస్త
- చందర్‌ను గెలిపిస్తే గొప్ప పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్త
- రామగుండం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

# బండి సంజయ్.. బ్లాక్‌మెయిలర్

నాపై ఐటీ దాడులు చేయించిన దుర్మార్గుడు

చందాల పేరుతో ఇబ్బంది పెడుతడు • కాంగ్రెస్ అభ్యర్థికి టికెట్ ఇప్పించిండు • నేను వ్యాపారులకు అండగా ఉంటా

మల్టీనేషనల్ కంపెనీలను తీసుకువస్తా

కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ హామీ

స్మార్ట్‌సిటీ తెచ్చానని ప్రమాణం చేస్తావా?

బండి సంజయ్‌కు సవాల్

..వివరాలు 16లో



కరీంనగర్‌లోని రెండో డివిజన్ రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్



మమ్మల్ని ముంచే కుట్ర

.. 3లో

గతంల రికార్డులు మార్చాలన్న, రికార్డులలోకి పేరు ఎక్కాలన్న చాలా ఇబ్బంది పడాల్సి వచ్చేది. పట్వారీ, ఆర్ఐ విచారించి, అధికారులు పరిశీలించి రికార్డులకు ఎక్కియాలంటే చాలా కాలమయ్యేది. ఆఫీసుల చుట్టూ తిరిగీ తిరిగి చెప్పులరిగేవి. ధరణి వల్ల భూముల కొనుగోలు, అమ్మకాలతో పాటు వెంటనే రికార్డుల్లోకి యజమాని పేరు వెంటనే ఎక్కుతది. రైతులను మోసం చేసే పరిస్థితి రాదు. కబ్జాలు, పట్టాదారులు అనే సమస్య లేకుండా భూ యజమాని పేరు పట్టాదారుడిగా రికార్డులోకి వెళ్తుంది. పాత పద్ధతిల రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తే, మళ్లీ పాత రోజులే వస్తయి. మనం రెవెన్యూ పరంగా మరో పదేళ్లు వెనక్కి వెళ్లాల్సి వస్తుంది. ఇగ ధరణి ఎత్తేస్తే రైతు బంధు రద్దయితది. కాంగ్రెస్ సచ్చేది లేదు.. వచ్చేదు లేదుగానీ, మా రైతుల జీవితాలను ఆగం చేసెటట్టు కనిపిస్తంది. మమ్మల్ని ముంచాలని కుట్ర చేస్తున్నరు. రైతులందరూ అప్రమత్తంగా ఉండాలె. కేసీఆర్‌కు అండగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు.

- రాజిరెడ్డి, ఎలబోతారం(కరీంనగర్ రూరల్)

# మీ దరిద్రపు పాలన మాకద్దు

- నాడు ఎన్ని కష్టాలు పెట్టారో మేం మరిచిపోలే
- యాభై ఏండ్లు పాలించి చేసింది గుండు సున్నా
- మూడు గంటలతో ఏం పంట పండించుకోమంటవ్
- 24 గంటలు ఉండంగ.. మీరేచ్చిది ఎందుకు..?
- తెలివి ఉన్నోడు ఎవడన్నా.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా..?
- మా బతుకు మమ్ముల బతుకనియ్యండి.. మా తెరువు రావద్దు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

.. 15లో

‘కాంగ్రెసోళ్లది ఏనాడైనా ఎవుసం చేసినా ముఖమేనా.. నాగలి పట్టిన్రా.. ఇత్తులు ఏసిన్రా.. ఎన్నడైనా రైతుల బాధలు తెలుసుకున్నరా.. మా కష్టాలు, కన్నీళ్లు పట్టించుకున్నరా.. అప్పుల పాలై సచ్చిపోతున్నా పట్టించుకోకపోతిరి? ఇప్పుడు ఎన్నికలున్నయని మళ్లీ వస్తున్నరు. నోటికి ఏదొస్తే అది ఈజీగా మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సరిపోతదని మేం అడిగితే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఎట్లా పెట్టుకుంటం. లచ్చ రూపాయలు ఎక్కన్నుంచి తెస్తం?’ అని జిల్లా రైతులు ఆగ్రహిస్తున్నరు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. నాడు అరిగోస పెట్టారని, అప్పటి బాధలు ఇంకా మరిచిపోలేదని గుర్తు చేస్తున్నారు. మళ్లీ తమ జీవితాలతో ఆడుకోవద్దని, ఈ ఎన్నికల్లో మీ పార్టీని తీసి బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. పదేండ్ల నుంచి తమను కంటికి రెప్పలా కాపాడుతున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ)

## ఎద్దెవుసం తెల్వనోడు పాలన చేస్తడా?

నేను ఓ కరెంటు (మోటర్ల) రిపేరర్‌నే. ఎవుసం కూడా చేస్త. 10 హెచ్‌పీ మోటర్లు వ్యవసాయనికి ఎన్నడూ సూడలే. తెలంగాణలో రైతులమంతా 3హెచ్, 5 హెచ్‌పీ మోటర్లే వాడుతం. ఊళ్లల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను 10 హెచ్‌పీ మోటర్లు ఎట్లా వాడుతరో నిలదీయాలి. ఎద్దెవుసం తెల్వనోనికి పాలన పగ్గాలు ఇస్తే రైతులమంతా ఆగమైతం. అసలు కాంగ్రెసోళ్లకు ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ ఎంతుంటదో? వాటికి ఎన్ని మోటర్లు పెడుతరో తెలుసా?. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే అవి ఎక్కడికక్కడ పేలిపోతయ్. కొత్తవి పెట్టాలి. వాటికోసం హైపవర్ లైన్లు వేయాలి. ఇవన్నీ చేయాలంటే ఎన్నేండ్లు కావాలి. ఇవన్నీ చేసినా అంత పెద్ద మోటర్‌తో పాటు వాటికి పైపులు కావాలంటే ఒక్కో రైతుకు ఎంతలేదన్నా ₹1.20 లక్షల నుంచి ₹1.50 లక్షల వరకు ఖర్చయితయ్. అంత స్థోమత రైతులకు ఉంటదా? కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేదు లేదుగానీ, ఆ పార్టీ నాయకులు పూటకో మాట మాట్లాడుతూ రైతులను ఆగం చేయాలని చూస్తున్నరు. కానీ ఎవుసం తెల్వనోళ్లను మేం నమ్మేది లేదు.



– చౌదరి అయిలయ్య, రైతు, గంగిపల్లి (మానకొండూర్ రూరల్)